
Read India
An imprint of Pratham Books

# నౌకా విహారం

హర్మిందర్ ఓహరీ



RGF Pratham
SERIES

Original Story (*English*) The Boat Ride by Herminder Ohri
© Rajiv Gandhi Foundation-Pratham Books, 2004



First Telugu Edition: 2010

Illustrations: Herminder Ohri
Design: Moonis Ijlal
Telugu Translation: Radha Viswanath


ISBN: 81-8263-680-9

Registered Office:
PRATHAM BOOKS
633-634, 4th "C" Main, 6th 'B' Cross, OMBR Layout,
Banaswadi, Bangalore 560 043
✆ +91 80 25420925 / 42052574



Regional Office:
New Delhi ✆ +91 11 41042483

Typesetting & Layout by:
Pratham Books, New Delhi



Printed by:
Pentaplus Printers Pvt. Ltd., Bangalore

Published by:
Pratham Books
www.prathambooks.org


Some rights reserved. This book is CC-BY-3.0 licensed.
Full terms of use and attribution available at:
http://www.prathambooks.org/cc

# నౌకా విహారం



రచన, చిత్రలేఖనము
హర్మిందర్ ఓహరీ

తెలుగు అనువాదం
రాధా విశ్వనాధ్



ఊర్లో ఉన్న ఒక తోటలో ఒక పెద్ద రావిచెట్టు ఉంది. ఆ చెట్టు మీద ఒక ఉడుతల కుటుంబం నివశిస్తోంది. ఆ కుటుంబంలో విక్కి అనే ఉడుత ఉంది. అది తనని గురించి తాను చాలా గొప్పగా అనుకుంటుంది. విక్కీ వాళ్ళ పినతండ్రి కొడుకు కాటు దూరంగా ఉండే అడవి నుంచి అందర్నీ కలవడానికి వచ్చింది.




“ఈ రోజు మనం ఒక పెద్దనౌకలో తిరగడానికి వెళ్దాం” అంది విక్కీ, కాటుతో. కాటుకి భయం వేసింది. నెమ్మదిగా అంది “కా...కా...కానీ నాకు నీళ్ళంటే భయం, నాకు ఈదడం కూడా రాదు”

“ఊరుకో! పిరికిపందా! విక్కీ పక్కనుండగా నీకేం భయం? నేనెన్నిసార్లు నావ మీద వెళ్ళలేదు!” అంటూ విక్కీ ముందుకు నడిచింది.




నది ఒడ్డున ఒక నావ వెదురుబొంగుతో కట్టి ఉంది. వాళ్ళిద్దరూ ఆ తాడు విప్పడానికి పరిగెత్తారు. నావ మీద ఎక్కి వాళ్ళిద్దరూ ఆనందిస్తున్నారు.





కొంతసేపట్లోనే నావ నదిలో ఊగడం మొదలుపెట్టింది. చెట్టుని రాసుకుంటూ, ఊగుతూ ముందుకు నడుస్తోంది. చాలా బాతులు ఈదుతూ కనబడ్డాయి కాటుకి, చేపలు కూడా నీళ్ళల్లోంచి తలలు పైకెత్తి మూతులు గుండ్రంగా చేసి “హల్లో” అన్నాయి. ఒక హంసల జంట కూడా తమ పొడగాటి అందమైన మెడలు ఊపుతూ ప్రక్కనుంచి వెళ్ళాయి.






ఒక్కసారి గెంతి వాటిని ముట్టుకోవాలని కాటుకి అనిపించింది. ఇంతలో కాటు నీళ్ళల్లో పడిపోయింది. పడుతుండగా కాటుకి ఆ దారిన వెళుతున్న చేపలు కనిపించాయి. “నన్ను రక్షించండి, రక్షించండి” అను అరుస్తూ, నీరు గుటకలు మింగేసింది.



విక్కీకి ఏం చెయ్యాలో తోచలేదు. అది నావ ఒక వైపు నుంచి రెండో వైపుకి గెంతుతూ "ఎవరైనా రక్షించండి" అని అరుస్తోంది. "ఉడుత నీళ్ళలో మునిగిపోతుంది, రక్షించండి" అని అరుస్తోంది. హంస, విక్కీ అరుపులు విని, నీళ్ళల్లో తన తల ముంచి సునాయాసంగా తన ముక్కుతో కాటుని పట్టుకుని నావ మీదకు చేర్చింది.



చలికి వణుకుతూ కాటు ఎండలో ఒళ్ళు కాచుకోవడానికి ప్రయత్నం చేస్తుంది. ప్రక్కన విక్కీ మాట్లాడకుండా కూర్చుని ఉంది. కాస్త జుట్టు ఆరి, శరీరం వేడెక్కాక కాటు మాట్లాడటం మొదలపెట్టింది. "ఎంత సరదాగా ఉందో! నా స్నేహితులు ఈ సంఘటన వింటే వాళ్ళకి నమ్మకం కూడా కలుగదు." కాటుకి తనేదో పెద్ద సాహసవీరుడి లాగా, ఓ పెద్దనౌకకి కెప్టెన్ అయిపోయినట్లుగా అనిపించింది.



నౌక ఒడ్డుకి చేరగానే, కాటు తన సాహసగాథ అందరికీ చెప్పాలని ఉత్సాహంతో ఉంది. కాని రోజులో జరిగిన సంఘటనల తరువాత కాటు తల కూడా నౌకలాగే తిరగడం మొదలెట్టింది.



భోజనాల బల్ల మీద ఇలా తల వాల్చిందో లేదో, కాటుకి కళ్ళు మూతలుపడి, నిద్ర కమ్ముకుని వచ్చేసింది. ఇది గాఢనిద్రలోకి జారిపోయింది.



విక్కీ అనే ఉడుత గొప్పలు చెప్పుకుంటుంది. ఒక రోజు పినతండ్రి కొడుకు వాళ్ళని కలవడానికి వచ్చింది. వాళ్ళిద్దరూ నావ మీద విహారం చేస్తుండగా హఠాత్తుగా... ఏదో జరిగింది. రెండు ఉడుతల సాహసకృత్యాలే ఈ కథ.

ఈ క్రమణికలో ఇతర పుస్తకాలు:

మన అందాల ప్రపంచం • ఒక పెద్ద సమస్య • రోన్డూ - ముక్కీ • చిన్నారి సాలీడు

అనేక భారతీయ భాషలలో ప్రచురితమయి, ఉత్తేజింప చేసే అద్భుతమైన కథలకోసం దర్శించండి **www.prathambooks.org**

మా పుస్తకాలు ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, పంజాబి, ఉర్దూ మరియు ఒరియా భాషలలో లభ్యమవుతాయి.

**PRATHAM BOOKS**

అతి తక్కువ ధరలలో అత్యంత విలువైన బాలల సాహిత్యాన్ని, భారతీయ భాషలలో అందించే స్వలాభాపేక్ష లేని ప్రచురణ సంస్థ ప్రథమ్ బుక్స్.

Age Group: 7-10 years
Nouka Viharam (Telugu)
MRP: Rs. 20.00

ISBN 81-8263-680-9